# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 6-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:4 పేజీలు:6 వెల: రూ.1/-


## తెలంగాణలో సంక్షేమమే తప్ప.. సంక్షోభం లేదు : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ఆగష్టు 5: తెలంగాణలో సంక్షేమమే తప్ప.. సంక్షోభం లేదని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో పల్లె, పట్టణ ప్రగతిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సభ్యులు మాట్లాడిన అనంతరం కేటీఆర్ వివరణ ఇచ్చారు.

9 ఏండ్లుగా తెలంగాణ అభివృద్ధికి నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక వైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మరో వైపు మౌలిక వసతులకు భారీగా కేటాయింపులు చేస్తున్నాం. బడ్జెట్ పెట్టుబడి వ్యయంలో తెలంగాణే ముందుంది. బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయం ఛత్తీస్‌గఢ్‌లో 15 శాతం, రాజస్థాన్‌లో 16 శాతం మాత్రమే ఉంది. తెలంగాణలో మాత్రం 26 శాతం పెట్టుబడి వ్యయంగా పెడుతున్నాం. నేను చెప్పేది తప్పుంటే వచ్చే ఎన్నికల్లో ఓడించండి అని కేటీఆర్ సవాల్ చేశారు.

రాష్ట్ర బడ్జెట్ అంటే విపక్షాలకు జమ ఖర్చుల లెక్క మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు బడ్జెట్ అంటే రాష్ట్ర ప్రజల జీవనరేఖ. తెలంగాణ నమూనా.. అంటే సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి. మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు, పట్టణాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం. వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సేవా రంగం దూసుకుపోతున్నాయి. తెలంగాణలో సంక్షేమమే తప్ప.. సంక్షోభం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో తెలంగాణలో పల్లె మురిసింది.. పట్టణం మెరిసింది. పల్లెల్లో హార్వెస్టర్లు, పట్టణంలో ఇన్వెస్టర్లు పరుగులు పెడుతున్నారు. 9 ఏండ్ల క్రితం రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ పరిస్థితి దారుణంగా ఉండే. కాంగ్రెస్ పాలన ఎంత చెత్తగా ఉండేదో ఆనాడే సభలో రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేటీఆర్ గుర్తు చేశారు.

### భట్టివన్నీ అబద్ధాలే..

నీళ్ల కోసం రోజుకొక ట్యాంకర్ తెచ్చుకుంటున్నామన్న భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. 2022 జనవరి నుంచి భట్టి ఒక్క ట్యాంకర్ కూడా బుక్ చేయలేదు. భట్టి ఉంటున్న ఇంట్లో మంచినీటి మీటర్ చెడిపోయింది. మీటర్ చెడిపోవడం వల్లే రూ. 2.90 లక్షల నీటి బిల్లు చెల్లించాల్సి వచ్చింది. మీటర్ పని చేసి ఉంటే.. భట్టి ఇంటికి కూడా ఉచిత మంచినీటి పథకం వర్తించేది. నగరంలో ప్రతి ఒక్కరికి 20 వేల లీటర్ల వరకు మంచినీరు ఉచితంగా ఇస్తున్నాం అని తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనంపై గవర్నర్ గ్రీన్ సిగ్నల్

### - గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా ఆర్టీసీ కార్మికులు జంగ్‌సైరన్
### -రాజ్‌భవన్ ముందు బైఠాయింపు.. దీంతో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి

హైదరాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనంపై గవర్నర్ తమిళిసై నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది!. ఆర్టీసీ బిల్లుపై కేసీఆర్ సర్కార్ ఇచ్చిన వివరణ పట్ల గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేందుకు గవర్నర్ అనుమతి తెలపనున్నారు.! శనివారం సాయంత్రం కల్లా పుదుచ్చేరి నుంచి హైదరాబాద్‌కు గవర్నర్ రానున్నారు. ఇవాళ రాత్రిలోగా ఆర్టీసీ బిల్లుకు ఆమోదం తెలిపనున్నట్లు తెలియవచ్చింది. ఆర్టీసీ సంస్థ, ఉద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా బిల్లుపై న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం తమిళిసై పచ్చజెండా ఊపారని తెలిసింది. ఈ విషయం బయటికి రావడంతో ఆర్టీసీ కార్మికులు ఆనందంలో మునిగితేలుతున్నారు. మొదట ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసన్తా రూపొందించిన బిల్లులో అభ్యంతరాలు ఉన్నాయంటూ గవర్నర్ తమిళిసై బిల్లును అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈమేరకు కాపీని రాజ్‌భవన్‌కు పంపించింది. ఆర్టీసీ కార్మికులకు కార్పొరేషన్ కంటే మెరుగైన జీతాలు ఉంటాయని ప్రభుత్వం అందులో పేర్కొన్నది. విలీనమైన తర్వాత రూపొందించే గైడ్‌లైన్స్‌లో అన్ని అంశాలు ఉంటాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ వాటా, 9వ షెడ్యూల్ సమస్యలను ఆంధ్రప్రదేశ్ తీరుగానే పరిష్కరిస్తామని వెల్లడించింది. తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బిల్లు రూపొందించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ విలీనం బిల్లు పాస్ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. కానీ ఆర్టీసీ విలీనం బిల్లుకు రాజ్‌భవన్ మోకాలడ్డుతోంది. సాంకేతికంగా మనీ బిల్లు కావడంతో గవర్నర్ కాన్సెంట్ కోసం రాష్ట్ర సర్కార్ పంపింది. అయితే బిల్లుపై గవర్నర్ పలు అభ్యంతరాలను వెలిబుచ్చారు. బిల్లు ఆమోదానికి తనకు కొంత సమయం కావాలని చెప్పారు. దీంతో సభలో ఆర్టీసీ బిల్లును ప్రవేశపెట్టడానికి అడ్డంకిగామారింది. ఈ నేపథ్యంలో గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా ఆర్టీసీ కార్మికులు జంగ్‌సైరన్ పూరించారు. శనివారం ఉదయం 2 గంటలపాటు బస్సులను నిలిపివేశారు. డిపోల ముందు ధర్నా చేశారు. గవర్నర్ బంగ్లాను ముట్టడించిన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది.. రాజ్‌భవన్ ముందు బైఠాయించారు. దీంతో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో గవర్నర్ లేవనెత్తిన అభ్యంతరలకు ప్రభుత్వం వివరణ ఇచ్చింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు-జగదీష్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 5:ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నంత కాలం సింగరేణిని ప్రైవేటీ కరణ కానివ్వబోమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. మరో 20 ఏండ్లు బిబి ఆర్ యస్ పార్టీనే అధికారంలో ఉంటున్నందున సింగరేణికి పరుల పాలు కానివ్వబోమని ఆయన తేల్చిచెప్పారు. శనివారం రాష్ట్ర శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,బి ఆర్ యస్ కు చెందిన బాల్కా సుమన్,జువ్వాది దివాకర్ రావు,సండ్ర వెంకట వీరయ్య, గండ్ర వెంకట రమణా రెడ్డి తదితరులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ ఆర్ టి సి, విద్యుత్ శాఖా లను ప్రైవేలీ కరణను యావత్ భారతదేశంలో అడ్డుకున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని ఆయన చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకే 2005 లోనే అడుగులు పడ్డాయన్నారు. అప్పుడు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయో నన్నారు.

కోల్ ఇండియా నిబంధనలు రూపుదిద్దుకుంది అక్కడి నుండే నన్నారు. అయితే సింగరేణి ఘనులను వేలం వేసే హక్కులు ఏ ఒక్కరికి లేవన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న నిక్షేపాలపైనే ఈ చట్టాలు అన్నారు. అది కూడా స్థానికులకే ఇవ్వాలి అన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అన్నారు. కొత్తగా వచ్చిన చట్టాలు ఆ ప్రాంతంలో ఉన్న నిక్షేపాలమిద నన్నారు. 2015 లో ఓపెన్ కాస్టులను బహిరంగ వేలం వేయాలన్న చట్టాన్ని కేంద్రం రూపొందించిందన్నారు. ఇది గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానికి 2021 జులై నెలలో లేఖ రాస్తూ ఇందులో ప్రధాని జోక్యం చేసుకోవాలని చేసిన విజ్ఞప్తిని మంత్రి జగదీష్ రెడ్డి గుర్తు చేశారు. 1974 లో ద్వైపాక్షిక ఒప్పందంలో బాగంగా యస్ సి సి ఎల్ తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కుదుర్చుకున్న ఆ ప్రాంతం పై సింగరేణికి మాత్రమే హక్కులు ఉన్నాయన్నారు.

1957 17(ం2)రిజర్వేషన్ ప్రకారం ఓపెన్ యాక్షన్ జరిగినా అది స్థానికులకే హక్కులుంటా యాన్నారు. 11(ం)ప్రకారము కేటాయింపులు కుడా జరుపుకోవచ్చన్న నిబంధన ఉందన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న ప్రైవేటు సంస్థలలో పని చేసే వారిని క్రమబద్దీకరించడం సాధ్యం కాదన్నారు. అయితే భూములు కొల్పోయిన వారికి ఉపాధి కల్పించడం కోసం వారి అర్హతలకు తగిన ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు.

యావత్ భారతదేశానికే సింగరేణి తలమానికాంగ నిలిచిందన్నారు. ఉద్యోగస్థులకు లాభాలలో వాటా ఇచ్చి నడుపుతున్న ఏకైక సంస్థ అన్నారు. అటువంటి సంస్థను ప్రవైటీకరించేందుకు 2005 లో నాటి కాంగ్రెస్ బీజం వేస్తే 2015 లో మోడీ సర్కార్ అందుకు కొనసాగింపుగా చట్టాలు తీసుకొచ్చిందన్నారు విద్యుత్ చట్టాలు,మినరల్ డెవలప్మెంట్ చట్టాలు,కోల్ ఇండియా చట్టాలు అందులో బాగామే నన్నారు. ఆర్‌డఆర్ ప్యాకేజి పై ఎటువంటి అపోహలు వలదన్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ల వద్దకు ఆ నిధులు చేరుకున్నాయాన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నందునే కొంత జాప్యం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నంత కాలం సింగరేణిని ప్రవైటీ కరణ జరగనివ్వబోమని గౌరవ సభ్యులు, సింగరేణి ఉద్యోగులు ఆయా ప్రాంతాల ప్రజలు ఎటువంటి బయన్దోళనలకు గురి కావొద్దన్నారు.

## ప్రజలకు మంచినీళ్లు తాగిస్తున్నాం.. ప్రతిపక్షాలకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 5:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద ప్రజలందరికీ మంచినీళ్లు తాగిస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రతిపక్షాలకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తాం.. మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా కూర్చుం టారు.. మీరు అక్కడ ఉంటారో లేదో చూసుకోవాలని ప్రతిపక్షాలను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. పల్లె, పట్టణ ప్రగతి పథకాలపై శాసనసభలో చేపట్టిన స్వల్పకాలిక చర్చపై మంత్రి కేటీఆర్ వివరణ ఇచ్చారు.

తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు నల్లాల ద్వారా అందుతుందని కేంద్ర మంత్రినే పార్లమెంట్‌లో ప్రకటించారని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్రం ప్రకటించిన అవార్డుల్లో 30 శాతం తెలంగాణకే వచ్చాయి. గత 9 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 29 వేల కోట్లకు పైగా ఖర్చు చేసింది. కాంగ్రెస్ హయాంలో గ్రామాల్లో పెట్టిన ఖర్చు రూ. 6 వేల కోట్లు మాత్రమే. కాంగ్రెస్ హయాంలో మానేరు ఒడ్డున ఉన్నవారికి కూడా మంచి నీరు అందేది కాదు. కాంగ్రెస్ 60 ఏండ్లలో చేయని పనులను 6 ఏండ్లలోనే చేసి చూపించాం. రాష్ట్రంలో 24 వేల ఆవాసాలకు నల్లా ద్వారా మంచినీరు ఇస్తున్నాం. రాష్ట్రంలో కొత్తగా లక్షన్నర కిలోమీటర్ల పైపులైన్లు వేశాం. నీళ్ల కోసం ఆనాడు నీళ్ల మంత్రి జానారెడ్డి దగ్గరకు వెళ్తే.. కన్నీళ్లు పెట్టించారు. నల్లగొండలో ఫ్లోరైడ్ రక్కసిని రూపుమాపాం అని కేటీఆర్ తెలిపారు.

కాంగ్రెస్ డబ్బా ఇండ్లు కట్టించి ఇచ్చింది.. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.28 లక్షల డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టాం. ఒక్క డబుల్ బెడ్ రూం ఇండ్లు ఏడు ఇందిరమ్మ ఇండ్లతో సమానం. గృహలక్ష్మి పథకం కింద మరింత మందికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పరిపాలనలో మున్సిపాలిటీలకు డబ్బులు రాకపోయేది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవాళ మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాం. పురపాలక శాఖ ఆధ్వర్యంలో 2014 -23 మధ్య ఒక లక్షా 21 వేల 294 కోట్లు ఖర్చు చేశాం. 2004 ? 14 వరకు చూస్తే ఖర్చు చేసింది రూ. 26,211 కోట్లు. అంటే 462 శాతం ఎక్కువ ఖర్చు చేశాం. కేంద్రం ఒక మిథ్య అని ఎన్టీఆర్ ఏనాడో చెప్పారు. రాష్ట్రాల సమాహారమే కేంద్రం. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిందేమి లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అఖిలభారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గో మహా పాదయాత్ర

ఖమ్మం, ఆగష్టు 5: (నేటినిజం ప్రతినిధి): పూజ్య గురుదేవులు బాలకృష్ణ గురుస్వామి అఖిల భారత గో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గో మహా పాదయాత్ర విజయవంతం కావాలని, ముక్కోటి దేవతలు కొలువున్న గోవును హిందూ బంధువులు పూజిస్తారు. గోవులను కాపాడాటానికి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చెయ్యాలని బాలకృష్ణ గురుస్వామి చేపట్టిన గో మహా పాదయాత్రకు అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సంపూర్ణ మద్దత్తు తెలుపుతుంది. 6వ తేదీన ఉదయం 8గంటలకు హైదరాబాద్ లో ప్రారంభమై తిరుపతి మీదుగా అరుణాచలం సుమారు 780 కిలోమీటర్లు వేర సాగె పాదయాత్రలో ఏబీఏపి కార్యకర్తలు, అయ్యప్ప స్వామి మాల ధరించే స్వాములు, అయ్యప్ప సేవకులు పాదయాత్ర చేసే స్వాములకు స్వాగతం పలుకుతూ వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరుచున్నాము.

## 60 సంవత్సరాలు వయసు పైబడిన వారందరికీ "5 లక్షల ఉచితఆరోగ్య భీమా"

హైదరాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);60 సంవత్సరాలు వయసు పైబడిన భారత పౌరులందరికి " 5 లక్షల రూపాయల ఉచితఆరోగ్య భీమా " ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ పథకం ఇప్పుడు ABHA హెల్త్ కార్డు గా మార్చబడింది..... వెబ్సైట్ ఓపెన్ అయింది.. ఇందులో రిజిస్టర్ అయిన వారికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల రూపాయల ఆయుష్మాన్ ABHA హెల్త్ కార్డ్ లభిస్తుంది..

5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా లభిస్తుంది . ఇందులో ఇచ్చిన లింక్ ని క్లిక్ చేసి మీ ఆధార్ నెంబరు టైప్ చేసి సబ్మిట్ చేసిన తర్వాత ఆధార్ కార్డు లింక్ అయ్యి ఉన్న ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుంది

ఆ ఓటిపి ని మరల టైప్ చేసిన తర్వాత మీ ఫోన్ నెంబర్ ను టైప్ చేయమని చెప్పి అడుగుతుంది మీ ఫోన్ నెంబర్ లో నమోదు చేసిన తరువాత మరలా ఓటిపి వస్తుంది ఆ ఓటిపి కూడా నమోదు చేస్తే మీ ఫోటో తో కూడిన ఆయుష్మాన్ హెల్త్ కార్డు మీరు వెంటనే డౌన్లోడ్ చేసుకోవచ్చు... Central Governmen వారి ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ప్రతి ఆరోగ్యశ్రీ హాస్పిటల్ లో చెల్లుబాటు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా 5 లక్షల రూపాయల హెల్త్ కార్డు ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ఇవ్వడం జరుగుతుంది.

దీనికి ఆధార్ కార్డ్ నెంబర్ మరియు ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలి. అప్లై చేసుకున్న ఒకే ఒక్క నిమిషాల్లో హెల్త్ కార్డు వస్తుంది. కింద లింక్ పంపుతున్నానము క్లిక్ చేసి చూడండి..https://healthid.ndhm.gov.in/ కేంద్ర ప్రభుత్వము వారు ప్రవేశ పెట్టిన ఈ ఉచిత ఆరోగ్య పదకమునకు సంబంధించిన పైన తేలీయ చేసిన విధముగా (wife and husband) కార్డు తీసుకొనవచ్చును.

## ఓ ఇన్‌ఫ్లుయెన్సర్ చేసిన ప్రకటనతో రణరంగంగా మారిన న్యూయార్క్ నగరం

న్యూ డిల్లీ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఓ ఇన్‌ఫ్లుయెన్సర్ చేసిన ప్రకటన కారణంగా న్యూయార్క్ నగరం రణరంగంగా మారింది. తన అభిమానులకు బహుమతులు ఇస్తానన్న ప్రకటనతో వేలాది మంది తరలివచ్చారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

న్యూయార్క్ కు చెందిన 21 ఏళ్ల కై సెనాట్ అనే యూట్యూబర్ కు అక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ నేపథ్యంలో అతను తన ఇన్ స్టాగ్రామ్ పేజీలో ఓ పోస్ట్ పెట్టాడు. మన్ హటన్ యూనియన్ స్క్వేర్ పార్క్ లో శుక్రవారం సాయంత్రం లైవ్ స్ట్రీమింగ్ ఈవెంట్ చేయనున్నట్లు అందులో పేర్కొన్నాడు. అంతేకాదు కార్యక్రమంలో అభిమానులను నేరుగా కలుస్తానని, వారికి ప్లే స్టేషన్ 5 గేమ్ కన్సోల్స్ సహా పలు బహుమతులు ఇస్తానని ప్రకటించారు.

ఇది చూసిన అభిమానులు మన్ హటన్ పార్క్ కు వేలాదిగా తరలివచ్చారు. వీరిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

కొందరు అభిమానులు అల్లర్లకు పాల్పడ్డారు. వీధుల్లో వాహనాలను అడ్డగించి, కార్ల అద్దాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు దిగారు. ఈ అల్లర్లలో పోలీసు అధికారులు సహా పలువురు గాయపడ్డారు. దీంతో కై సెనాట్ పై పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు ది గార్డియన్ తెలిపింది. సెనాట్ పై అల్లర్లను ప్రేరేపించడం వంటి నేరారోపణలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు పేర్కొంది.

## చంద్రబాబు, జగన్‌కు ధన్యవాదాలు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పక్క రాష్ట్రంలోని చంద్రబాబు, జగన్‌కు అర్థమైంది. కానీ రాష్ట్రంలోని విపక్షాలకు అర్థం కావడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో చేపట్టిన స్వల్ప కాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. హైదరాబాద్ అభివృద్ధిని, భూముల విలువను చంద్రబాబు గుర్తించారు. తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 100 ఎకరాలు కొనొచ్చు అని చంద్రబాబు అన్నారు.

తెలంగాణ అభివృద్ధిని ఒప్పుకున్న చంద్రబాబుకు ధన్యవాదాలు. కేసీఆర్‌కు రైతులపై ప్రేమ ఉన్నందునే మీటర్లకు ఒప్పుకోలేదని చంద్రబాబు అన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలను ఏపీ సీఎం జగన్ కూడా మెచ్చుకున్నారు. దిశ ఘటన విషయంలో ఐ సెల్యూట్ టు కేసీఆర్ అని జగన్ కూడా అన్నారు. తెలంగాణ శాంతి భద్రతలను మెచ్చుకున్న జగన్‌కు కూడా ధన్యవాదాలు. జగన్, చంద్రబాబుకు అర్థమైన విషయాలు విపక్షాలకు అర్థం కావట్లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

### నేటి కందం - నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ మానవత మంటగలువగ
దానవ మూకలు తెగబడి దాడి నొనర్చన్
జనాలి జీవనయు గుచునను
హీనమ్ముగ చరితనిలిచె హీరోషిమా !!

(6-8-1945 హీరోషిమా మీద అణుబాంబు దాడి..)



-రాధశ్రీ
సెల్:9494481210

## తోషాఖానా కేసులో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష

ఇస్లామాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తోషాఖానా కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. ఇస్లామాబాద్ ట్రయల్ కోర్టు ఆ కేసులో ఇవాళ తుది తీర్పు వెలువరించింది. ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమ పద్ధతిలో ఇమ్రాన్ బహుమతుల్ని అమ్ముకున్నట్లు తేల్చారు. ఇమ్రాన్‌కు ఈ కేసులో లక్ష రూపాయాల జరిమానా విధించారు.

ఇమ్రాన్‌పై నమోదు అయిన ఆరోపణలు రుజువైనట్లు ఇవాళ విచారణ సమయంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి హుమాయున్ దిలావర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘానికి ఇమ్రాన్ కావాలనే తప్పుడు వివరాలను వెల్లడించినట్లు కోర్టు తెలిపింది. ఎలక్షన్ చట్టంలోని 174వ సెక్షన్ ప్రకారం కోర్టు ఆయనకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టు ఆదేశాల అమలు కోసం కాపీ ఆర్డర్‌ను ఇస్లామాబాద్ పోలీసు చీఫ్‌కు పంపించాలని జడ్జి దిలావర్ తెలిపారు. దోషిగా తేలిన ఇమ్రాన్‌ను లాహోర్‌లో అరెస్టు చేశారు. కోట్ లక్‌పత్ జైలుకు ఆయన్ను తరలిస్తున్నట్లు పంజాబ్ పోలీసులు వెల్లడించారు. జమాన్ పార్క్ కు భారీ సంఖ్యలో వచ్చిన పోలీసులు ప్రత్యేక వాహనంలో ఆయన్ను జైలుకు తరలించారు.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

### -ముగ్గురు మృతిచెందగా, మరో 17 మంది గల్లంతు

కేదార్‌నాథ్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. రుద్రప్రయాగ్ జిల్లాలోని కేదార్‌నాథ్‌కు 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న గౌరికుండ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా, మరో 17 మంది గల్లంతు అయినట్లు తెలుస్తోంది. భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడినట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రస్తుతం గౌరీకుండ్ వద్ద రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నారు. భారీ స్థాయిలో రాళ్లు, మట్టిపెల్లలు పడడంతో.. రోడ్‌సైడ్ ఉన్న షాపులు, దాబాలు కొట్టుకుపోయాయి.

అయితే ఆ షాపులు, దాబాల్లో నలుగురు స్థానికులతో పాటు 16 మంది నేపాలీలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎస్డీఆర్ఎఫ్ దళాలు సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఉత్తరకాశీలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. హిమాచల్ ప్రదేశ్‌తో ఉన్న బోర్డర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. అరాకోట్-చిన్వా రూట్లో ఉన్న మోల్డీ వద్ద భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. డజన్ల సంఖ్యలో స్థానిక గ్రామస్థులతో సంబంధాలు తెగిపోయాయి. ఆ రూట్లో వెళ్తున్న ప్రయాణికులు ఎక్కడిక్కడ నిలిచిపోయారు.

## హైదరాబాద్ అమెరికాతో పోటీ పడుతోంది.. భట్టి విక్రమార్కపై మంత్రి తలసాని ఫైర్



హైదరాబాద్, ఆగష్టు 5:రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అమెరికాతో పోటీ పడుతుందని, నగరంలో మంచినీటి సమస్య లేనే లేదని తేల్చిచెప్పారు. శాసనసభలో పట్టణ ప్రగతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నగర అభివృద్ధి తమ ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. ఈ వ్యాఖ్యలను మంత్రి తలసాని తప్పుబట్టారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ లీడర్‌కు గతి లేకుండా పోయింది అని తలసాని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో ఏం జరిగిందో ఈ ప్రపంచమంతా చూస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్.. ఒక నూతనమైన ఒరవడిలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, స్టీలు బ్రిడ్జిలు, లింక్ రోడ్లును అభివృద్ధి చేశారు. ఎస్ఆర్‌డీపీ కింద పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నాలాలను అభివృద్ధి చేశారు. కరెంట్, మంచినీటి విషయంలో హైదరాబాద్ ప్రజలకు ఇబ్బందులు లేవు. గతంలో ఎండాకాలం వచ్చిందంటే చాలు నీటి కష్టాలుండేవి. ఎల్ఈడీ లైట్లు, పార్కులు, ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేశాం. హైదరాబాద్ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా హైదరాబాద్‌కు వచ్చి సెటిలవుతున్నారు. ప్రతిపక్షాలు బాధ్యాతయుతంగా వ్యవహరించాలి. దేశ, విదేశాల నుంచి వచ్చిన వారు హైదరాబాద్ అభివృద్ధిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ధర్నాలు, ఆందోళనలు లేవు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి మంచి నీటిని అందిస్తున్నారు. నగరంలో వైకుంఠధామాలు ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ అమెరికాతో పోటీ పడే స్థాయికి వచ్చింది. పేదోళ్లు బాగుపడితే కాంగ్రెసోళ్లకు ఎందుకు ఇష్టం ఉండదు. బడుగు, బలహీన వర్గాల కోసం హైదరాబాద్ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తున్నాం అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## ఈ ఏడాది ఘనంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిద్దాం - కెటిఆర్ పిలుపు

హైదరాబాద్, ఆగష్టు 5: ప్రతి ఏడాది జాతీయ చేనేత దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో చేనేత వారోత్సవాలు జరగనున్నాయి. దీంతోపాటు 7 తేదీ నుంచి 14వ తేదీ వరకు పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన కొనసాగుతుంది. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 7500 మంది నేతన్నలతో రాష్ట్రస్థాయి చేనేతల సంబరాలను నిర్వహించనున్నాం. కేవలం సంబరాలే కాకుండా ఈ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని అనేక నేతన్న సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రకటించబోతున్నది. చేనేత మిత్ర కార్యక్రమాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేతన్నలకు సమగ్ర ఆరోగ్య బీమా కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. దీనికి అదనంగా నేతన్నకు బీమా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగించబోతున్నాం. ప్రస్తుతం ఉన్న పిట్ లూమ్స్ ను ఫ్రేమ్ లూమ్స్ గా అప్ గ్రేడ్ చేసేందుకు తెలంగాణ చేనేత మగ్గం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించుకోబోతున్నాం. హైదరాబాద్‌లోని శిల్పారామంలో చేనేత హ్యాండీక్రాఫ్ట్ మ్యూజియం, ఉప్పల్ భగాయత్‌లో కన్వెన్షన్ సెంటర్‌కు శంఖుస్థాపన చేయనున్నాం అని కేటీఆర్ తెలిపారు.

రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను ఈ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వారితో పంచుకోవాలని ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులందరినీ కోరారు. . ఇందులో భాగంగా ఆయా పరిధిలో ఉన్న నేతన్నలతో జాతీయ చేనేత దినోత్సవ సంబురాల్లో కలిసి పాల్గొని, వారితో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# దేవుడిచ్చిన వరం స్వచ్ఛమైన స్నేహం

## (06 ఆగష్టు 'అంతర్జాతీయ స్నేహ దినం' సందర్భంగా)

1930 దశకంలో హాల్‌మార్క్ కార్డుల వ్యాపారి 'జోయ్ హాల్' ప్రవేశ పెట్టిన స్నేహ దినాన్ని 1958 నుంచి పెరుగ్వే 'అంతర్జాతీయ స్నేహ దినం (ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే)'గా పాటించడం ప్రారంభించింది. 2011 నుంచి ఐరాస కూడా అంతర్జాతీయ స్నేహ దినాన్ని (30 జూలైన) పాటిస్తున్నది. త్యాగానికి నిలువెత్తు నిదర్శనం స్నేహం. అవధులు లేని స్నేహాన్ని ఆస్వాదించడం ఓ నేర్పు. మనసులో మాటను, సుఖదుఃఖాలను పంచుకోవడానికి, మనసును తేలిక పరుచుకోవడానికి ఓ అద్భుత నేస్తం కావాలి. అమ్మ రొమ్ము పాల వలె స్నేహ హస్తం కూడా స్వచ్ఛమైంది, పవిత్రమైందని మనకు తెలుసు. స్నేహితులు లేని వారుండరు. ప్రాణమిత్రులను కలిగి ఉండడం ఓ అదృష్టం. అదో దేవుడిచ్చిన అపురూప వరం. స్నేహబంధానికి కులమతాల విబేధాలు లేవు, ఆర్థిక అంతరాలు ఉండవు.

అంతర్జాతీయ స్నేహ దినోత్సవం-2023 నినాదం:

స్నేహ బంధాన్ని గుర్తు చేసుకోవడం, ప్రాణమిత్రులను కలుసుకోవడం, ఉల్లాసంగా ప్రకృతిలో మిత్రులతో గడపడం, కలిసి భోజనాలు చేయడం, స్నేహితునికి కృతజ్ఞతలు తెలపడానికి వేదికగా ప్రతి ఏటా ఆగష్టు తొలి ఆదివారం, అనగా 06 ఆగష్టు 2023న ప్రపంచదేశాలు 'అంతర్జాతీయ స్నేహ దినం' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ స్నేహ దినం-2023 నినాదంగా 'స్నేహంతో మానవాళి స్ఫూర్తిని పంచుదాం (షేరింగ్ ది హ్యూమన్ స్పిరిట్ త్రూ ఫ్రెండ్‌షిప్)'అనబడే అంశాన్ని తీసుకున్నారు. వ్యక్తుల మధ్యనే కాకుండా ఇరుగుపొరుగు, ప్రాంతాలు, దేశాల మధ్య కూడా స్నేహ వాతావరణం పెరిగితేనే విశ్వ శాంతి కపోతం స్వేచ్ఛగా ఎగురుతుంది. ఈ రోజున ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు ధరించడం, గ్రీటింగ్ కార్డులు/కానుకలు పంచుకోవడం, ప్రకృతి ఒడిలో ఆనందంగా గడపడం, కేకులు కట్ చేయడం, మిఠాయిలు పంచుకోవడం లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు.

### జీవితంలో అంతర్భాగం స్నేహబంధం:

'నీ స్నేహితులెవరో తెలిస్తే నీ వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చనే' నినాదం మనకు విధితమే. స్నేహం జీవితంలో ఓ అంతర్భాగం. కుటుంబ సభ్యులు, సమీప బంధువులతో పంచుకోలేని పలు రహస్యాలకు కూడా స్నేహితులతో పంచుకోవడం, సలహాలు తీసుకోవడం, మనసులో భావాలను పంచుకోవడం జరుగుతుంది. స్నేహ బంధం భర్తీ చేయలేని అద్వితీయ భావన. సద్గుణాలు కలిగిన ప్రాణమిత్రులను పొందడం ఓ అదృష్టం. స్నేహితుడు బాధలో ఉపశమన లేపనంగా, సంతోషాన్ని రెట్టింపు చేసే చెలిమి చెలిమగా, ప్రమాదంలో ఆపన్న హస్తంగా, జారినపుడు ఊత కర్రగా, ఎదుగుదలలో పారాచూట్‌గా, ఆనందసాగర సృష్టికర్తగా, ఒత్తిడిని హరించే మృదు స్పర్శగా, అనారోగ్యంలో ఔషధంగా, మండుటెండలో మహావృక్ష నీడగా, నిరుత్సాహ వేళ ప్రేరణ కలిగించే అమృత హస్తంగా, ప్రతి పశ్నకు సరైన సమాధానమైన 'పవిత్ర స్నేహబంధం' బహు విధాలుగా ఉపయోగపడుతున్నది. హృదయాలను గెలిస్తే సంతోషాల ఆకాశంలో విహరించ వచ్చు. సుఖాలను, స్వార్థాలను, లాభాలను మాత్రమే కోరుకునేది స్నేహం అసలే కాదు. జీవితాంతం మన వెంట వచ్చే అపురూప నిధి స్నేహం. పిల్లల నుండి పండు ముసలి వరకు స్నేహితుడు లేని వ్యక్తులు కనిపించరు. అందమైన స్నేహ భావానికి జంతువులు కూడా మినహాయింపు కాదు. దేవుడిచ్చిన అమూల్య వరమైన స్నేహంలో స్వార్థ బుద్ధికి తావు ఉండదు. వర్ణ వర్గ జాతి విభేదాలను మరిపించి మానసికంగా ఏకం చేయగల అపారశక్తి స్నేహానికి ఉంటుంది. సంతోషాన్ని పంచుకునే వారు సాధారణ స్నేహితులైతే, దుఃఖంలో కన్నీటిని తుడిచే హస్తలే అసలైన స్నేహితులు అవుతారు. అందరికీ అనేకులు స్నేహితులు ఉంటారు, కాని కొందరు మాత్రమే ప్రాణమిత్రులు ఉంటారనేది వాస్తవం.

స్నేహానికి దూరాలు, కంచెలు, సరిహద్దులు అడ్డురాలేవు. స్నేహబంధం పరమ పవిత్రమని, స్నేహ హస్తాన్ని కోరుకోవడం, స్నేహహస్తాన్ని అందించడం మనందరి కర్తవ్యమని తెలుసుకుందాం. స్నేహానికి ఇవ్వడం మాత్రమే తెలుసు, తీసుకోవడాన్ని ఆశించదు. అపురూపమైన స్నేహాన్ని ఆసాంతం ఆస్వాదిద్దాం, ఆనందతీరాలు విహరిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఒక చరిత్రాత్మక కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 6న, దేశ వ్యాప్తంగా 508 రైల్ వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఆగష్టు 5:ఒక చరిత్రాత్మక కార్యక్రమం లో భాగంగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 6వ తేదీ నాడు ఉదయం 11 గంటల కు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా దేశ వ్యాప్తం గా 508 రైల్ వే స్టేశన్ ల పునరభివృద్ధి కై శంకుస్థాపన ను చేయనున్నారు.

అత్యాధునికమైందిగా ఉండేటటువంటి సార్వజనిక రవాణా కు ప్రాధాన్యాన్ని ఇవ్వడాన్ని గురించి ప్రధాన మత్రి తరచు గా నొక్కిచెప్తూ వస్తున్నారు. దేశం లో నలుమూలల ప్రజలు ప్రయాణించాలనుకొంటే రైలు మార్గాల వైపే మొగ్గు చూపుతూ ఉంటారని గమనించి, ఆయన రైల్ వే స్టేశన్ లలో ప్రపంచ శ్రేణి సౌకర్యాల ను అందించడానికి పెద్ద పీట ను వేయాలని స్పష్టం చేస్తుంటారు. ఈ యొక్క దృష్టికోణం నుండి స్ఫూర్తి ని పొంది, దేశం అంతటా 1309 స్టేశన్ లకు క్రొత్త మెరుగుల ను దిద్దడం కోసం అమృత్ భారత్ స్టేశన్ స్కీము ను ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ పథకం లో భాగం గా, ప్రధాన మంత్రి 508 స్టేశన్ ల పునరభివృద్ధి కి శంకుస్థాపన ను చేయనున్నారు. ఈ స్టేశన్ లకు 24,470 కోట్ల రూపాయల కు పైచిలుకు ఖర్చు తో క్రొత్త మెరుగుల ను దిద్దడం జరుగుతుంది. నగరానికి ఇరు ప్రక్కలా సరైన ఏకీకరణ కు తావును ఇస్తూ, ఈ స్టేశన్ లను 'సిటీ సెంటర్ లు' గా అభి వృద్ధి పరచడానికి విపుల ప్రణాళికల ను సిద్ధం చేయడం అవుతోంది. రైల్ వే స్టేశన్ కు చుట్టూరా నగరం సంపూర్ణమైన రీతి లో అభి వృద్ధి చెందాలన్న సమగ్ర దృష్టికోణం తో ఈ ఏకీకరణ చోటు చేసుకోనుంది.

ఈ 508 స్టేశన్ లు 27 రాష్ట్రాల లోను మరియు కేంద్ర పాలిత ప్రాంతాల లోను విస్తరించి ఉన్నాయి. వీటి లో ఉత్తర్ ప్రదేశ్ లో మరియు రాజస్థాన్ లో చెరి 55 రైల్ వే స్టేశన్ లు, బిహార్ లో 49, మహారాష్ట్ర లో 44, పశ్చిమ బంగాల్ లో 37, మధ్య ప్రదేశ్ లో 34, అసమ్ లో 32, ఒడిశా లో 25, పంజాబ్ లో 22, గుజరాత్ లోను మరియు తెలంగాణ లోను చెరి 21 స్టేశన్ లు, ఝార్ ఖండ్ లో 20 స్టేశన్ లు, ఆంధ్ర ప్రదేశ్ లోను మరియు తమిళ నాడు లో చెరి 18 స్టేశన్ లు, హరియాణా లో 15 స్టేశన్ లు, కర్నాటక లో 13 స్టేశన్ లు సహా ఇతర స్టేశన్ లు భాగం గా ఉన్నాయి.

ఈ పునరభి వృద్ధి ప్రక్రియ రాక పోక ల కు చక్కనైన వ్యవస్థ కు, ఇంటర్ మోడల్ ఇంటిగ్రేశన్ కు పూచీ పడడం మరియు ప్రయాణికుల కు మార్గదర్శకం గా ఉండగల సుందరమైన సైన్ బోర్డులు సహా ఆధునిక సదుపాయాల ను అందుబాటు లోకి తీసుకు రానుంది. ఈ స్టేశన్ భవనాల రూపురేఖల ను స్థానిక సం స్కృతి, వారసత్వం మరియు వాస్తు రీతుల స్ఫూర్తి తో దిద్దితీర్చడం జరుగుతుంది.

# సూక్ష్మ పోషకాల ఎరువులపై అధ్యాయనం

న్యూఢిల్లీ, ఆగష్టు 5:ఫోలియర్ స్ప్రేగా ఉపయోగించే ఇఫ్కో సూక్ష్మ పోషక యూరియా (ద్రవం) ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి, ఎంపిక చేసిన 20 ప్రాంతాల్లోని ఎంపిక చేసిన పంటల్లో అధ్యయనం నిర్వహించినట్లు 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్' (ఇక్రా) సమాచారం ఇచ్చింది. సాంప్రదాయ యూరియాకు బదులుగా సూక్ష్మ పోషక యూరియాను స్ప్రేగా ఉపయోగించవచ్చని ఆ అధ్యయనంలో తేలింది. సూక్ష్మ పోషక యూరియాను స్ప్రే చేసే లక్షణంతో పాటు, సాంప్రదాయ యూరియా వాడకం కంటే 3-8% ఎక్కువ దిగుబడి ప్రయోజనం ఉంటుంది. ఈ నేపథ్యంలో, కేంద్ర వ్యవసాయం ఉ రైతుల సంక్షేమ విభాగం (డీఏఉఎఫ్‌డబ్ల్యూ), సూక్ష్మ పోషక యూరియాను సూక్ష్మ పోషక నైట్రోజన్ ఎరువులుగా ఎరువుల నియంత్రణ ఉత్తర్వు-1985లో తాత్కాలికంగా ప్రకటించింది.

ఇఫ్కో, సీఐఎల్ సూక్ష్మ పోషక డీఏపీని అభివృద్ధి చేశాయని, ఎంపిక చేసిన ఇక్రా సంస్థలు/ఎస్‌ఏయూల్లోని ఎంపిక చేసిన పంటలపై ప్రాథమిక క్షేత్ర పరీక్షలు నిర్వహించాయని ఇక్రా తెలిపింది. సూక్ష్మ పోషక డీఏపీని విత్తన శుద్ధిగా, స్ప్రేగా ఉపయోగించడం వల్ల, సాంప్రదాయిక గుళికల డీఏపీని ఆదా చేసే అవకాశం ఉందని నివేదిక సూచించింది. ఈ ప్రకారం, సూక్ష్మ పోషక డీఏపీని ఎరువుల నియంత్రణ ఉత్తర్వు- 1985 కింద భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతోపాటు, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్), ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోపరేటివ్ లిమిటెడ్‌కు (ఇఫ్కో) సూక్ష్మ పోషక డీఏపీ ఉత్పత్తికి అనుమతి లభించింది.

సూక్ష్మ పోషక యూరియా ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటులో భారత ప్రభుత్వ ప్రత్యక్ష పాత్ర లేదు. అయితే, 17 కోట్ల బాటిళ్ల సామర్థ్యంతో కలోల్, ఫుల్పూర్, అయోన్లాలో మూడు సూక్ష్మ పోషక యూరియా ప్లాంట్‌లను ఇఫ్కో ఏర్పాటు చేసింది.

ఇఫ్కో, తన కలోల్ ప్లాంట్‌లో ఈ ఏడాది మార్చి 8వ తేదీ నుంచి డీఏపీ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది. కాండ్లా, పారాదీప్ వద్ద మరో రెండు ప్లాంట్లను ప్రారంభించనుంది. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, సంవత్సరానికి 4 కోట్ల బాటిళ్ల (ఒక్కో బాటిల్ 1 లీటర్) ఉత్పత్తి సామర్థ్యంతో అత్యాధునిక సూక్ష్మ పోషక డీఏపీ ఉత్పత్తి కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసింది.

కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ విషయాన్ని తెలిపారు.

# అసంక్రమిత వ్యాధుల(ఎన్సీ) నివారణ, నియంత్రణపై తాజా పరిస్థితి

న్యూఢిల్లీ, ఆగష్టు 5:ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం)లో భాగంగా నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్పి-ఎన్సీడీ) నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం కింద రాష్ట్రాలు/యుటి లకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. రాష్ట్రాలు/యుటిల నుండి స్వీకరించిన ప్రతిపాదనల ఆధారంగా సహాయం, అందుబాటులో వనరుల బట్టి ఉంటుంది. ఈ కార్యక్రమం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించడం, ముందస్తు రోగ నిర్ధారణ, నిర్వహణ, తగిన స్థాయి ఆరోగ్య సంరక్షణ సదుపాయానికి సిఫార్సు చేయడంపై దృష్టి పెడుతుంది. నాన్- కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్సీడీలు) జిల్లా స్థాయి వరకు, అంతకంటే తక్కువ కార్యకలాపాల కోసం, రాష్ట్రాలకు ఎన్హెచ్ఎం కింద 60:40 నిష్పత్తిలో (ఎన్ఈ, కొండ ప్రాంతాలలో 90:10) ఆర్థిక సహాయం అందిస్తారు . ఎన్పి -ఎన్ సిడి కింద, 724 జిల్లా ఔఅఅ క్లినిక్‌లు, 210 కార్డియాక్ కేర్ సెంటర్, 326 డిస్ట్రిక్ట్ డే కేర్ సెంటర్లు, 6110 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఎన్ సిడి క్లినిక్‌లు ఏర్పాటు అయ్యాయి.

జాతీయ ఆరోగ్య విధానం , 2017, 2010 బేస్‌లైన్ స్థాయిల నుండి 2020 నాటికి పొగాకు వినియోగంలో 15%, 2025 నాటికి 30% సాపేక్ష తగ్గింపు లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. గ్లోబల్ అడల్ట్ టొబాకో రెండవ రౌండ్ నివేదిక ప్రకారం సర్వే , 2009-10 నుండి 2016-17 వరకు పొగాకు వినియోగంలో 17.3% సాపేక్ష తగ్గింపు ఉంది. దీంతో 2020లో నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరింది. 2025 నాటికి పొగాకు వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యాన్ని మరింతగా సాధించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని నియంత్రించడానికి సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు (ప్రకటనల నిషేధం, వాణిజ్య, ఉత్పత్తి, సరఫరా, పంపిణీ నియంత్రణ) చట్టం, 2003 (సిఓపిటిఏ 2003) అనే సమగ్ర చట్టం రూపొందించారు. పొగాకు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 47లో పొందుపరిచిన విధంగా సాధారణంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో, ఉన్న నిబంధనలు బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించాయి; మైనర్లకు, వారిచే పొగాకు ఉత్పత్తుల అమ్మకంపై నిషేధం, విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం; పొగాకు ఉత్పత్తుల ప్రత్యక్ష, పరోక్ష ప్రకటనలపై నిషేధం, నిర్దేశిత ఆరోగ్య హెచ్చరికలను తప్పనిసరిగా ప్రదర్శించడం తప్పనిసరి .

పొగాకు నియంత్రణ దిశగా ప్రయత్నాలను మరింత వేగవంతం చేసేందుకు, ప్రభుత్వం 2007-08లో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం పిల్లలు, యువకుల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పొగాకు వినియోగాన్ని నిరుత్సాపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఇది పొగాకు వినియోగం హానికరమైన ప్రభావాల గురించి సాధారణ, నిరంతర ప్రజా చైతన్య ప్రచారాల ద్వారా అవగాహన కల్పించడానికి కూడా ఉపయోగపడుతుంది. పొగాకు వాడకాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్న పొగాకు వినియోగదారులను చేరుకోవడానికి నేషనల్ టొబాకో క్విట్‌లైన్ పొగాకు విరమణ సేవలను అందిస్తుంది. రాష్ట్రాలు/యుటీ లు ఎప్పటికప్పుడు సిఓపిటీఏ అమలు కోసం డ్రైవ్‌లను చేపడతాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రయత్నాలను రాష్ట్ర పొగాకు నియంత్రణ సెల్స్ ,జిల్లా పొగాకు నియంత్రణ సెల్స్ కూడా పర్యవేక్షిస్తాయి. అదనంగా, మంత్రిత్వ శాఖ కోఫ్తా చట్టంలో, 2003లోని సెక్షన్-6ను సమర్థవంతంగా అమలు చేయడం కోసం "పొగాకు రహిత విద్యా సంస్థ (సవరణ) కోసం మార్గదర్శకాలు" కూడా జారీ చేసింది. జాతీయ ఆరోగ్య విధానం (2017) ప్రకారం, అసంక్రమిత వ్యాధుల లక్ష్యం 2025 నాటికి హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధుల నుండి అకాల మరణాలను 25% తగ్గిస్తుంది. సాధారణ ఎన్సిడిల నివారణ, నియంత్రణ, స్క్రీనింగ్ కోసం జనాభా ఆధారిత చొరవ అంటే మధుమేహం, రక్తపోటు, సాధారణ క్యాన్సర్‌ల కోసం దేశంలో ప్రారంభించారు. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో భాగంగా కూడా. చొరవ కింద, 30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వారి స్క్రీనింగ్ కోసం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సాధారణ ఎన్సిడీల స్క్రీనింగ్ అనేది ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల క్రింద సర్వీస్ డెలివరీలో అంతర్భాగం.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ పథకం ద్వారా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కింద, వెల్నెన్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, సమాజ స్థాయిలో లక్ష్య కమ్యూనికేషన్ ద్వారా ఎన్సిడిల నివారణ అంశం బలోపేతం చేయడం జరిగింది. ఎన్సిడిల గురించి ప్రజలకు అవగాహన పెంచడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ, జాతీయ ఆరోగ్య దినోత్సవాల పరిశీలన, నిరంతర సమాజ అవగాహన కోసం ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాను ఉపయోగించడం వంటి ఇతర కార్యక్రమాలు ఉన్నాయి. ఇంకా, ఎఫ్ఎస్ఎస్ఏఈ ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం ప్రచారం జరుగుతుంది. ఫిట్ ఇండియా ఉద్యమాన్ని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది. వివిధ యోగా సంబంధిత కార్యకలాపాలను ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. అదనంగా, ఎన్పి-ఎన్సీడీ వారి ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్స్ ప్రకారం రాష్ట్రాలు/యుటీలు చేపట్టే హృదయ సంబంధ వ్యాధుల కోసం అవగాహన కల్పన కార్యకలాపాలకు ఎన్ హెచ్ఎం కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# తీర ప్రాంతాల్లో చేపల ఓడరేవులు

న్యూఢిల్లీ, ఆగష్టు 5:మహారాష్ట్రలో తొమ్మిది (09) చేపల ఓడరేవలు ప్రాజెక్టులను (వివరాలు అనుబంధం-ఎలో) ప్రభుత్వం ఆమోదించింది, వీటిలో నాలుగు (04) ప్రాజెక్టులను ఓడరేవులు, నౌక మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ,మత్స్య శాఖతో సంయుక్త విధానం లో ఆమోదించింది. మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ మరియు ఐదు (05) ప్రాజెక్ట్‌లను ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద డీ ఓ ఎఫ్ ఆమోదించింది. డీ ఓ ఎఫ్ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీ ఎం ఎం ఎస్ వై) కింద మహారాష్ట్రలో తొమ్మిది (09) చేపల ల్యాండింగ్ కేంద్రాల (వివరాలు అనుబంధం-ఎ‌ఎలో) నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# ప్రత్యామ్నాయ ఎరువులను ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలు

న్యూఢిల్లీ, ఆగష్టు 5:వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి, సేంద్రియ ఎరువులు ఉ జీవ ఎరువులను కలిపి వినియోగించడాన్ని భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భూసార పరీక్ష ఆధారిత సిఫార్సుల ఆధారంగా వీటిని సమతుల్య స్థాయిలో వినియోగించేలా ప్రోత్సహిస్తోంది. పరంపరగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై), నమామి గంగే, భారతీయ ప్రకృతిక్ కృషి పథతి (బీపీకేపీ), మిషన్ ఆర్గానిక్ వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ ఫర్ నార్త్-ఈస్ట్ రీజియన్ (ఎంఓవీసీడీఎన్ఈఆర్), నేషనల్ ప్రాజెక్ట్ ఆన్ ఆర్గానిక్ ఫార్మింగ్ (ఎన్‌పీవోఎఫ్) వంటి సేంద్రియ పథకాల కింద, సేంద్రియ, జీవ ఎరువుల వాడకం కోసం రైతులకు సాయం అందుతోంది. నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి అవగాహన కల్పన ఉ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం, ఈ ఏడాది జూన్ 28న జరిగిన సమావేశంలో, "పీఎం ప్రోగ్రామ్ ఫర్ రెస్టోరేషన్, అవేర్‌నెస్ జనరేషన్, నరిష్‌మెంట్ అండ్ అమెలియోరేషన్ (పీఎం-ప్రణామ్)"ను ఆమోదించింది. ఎరువులను స్థిరంగా, సమతుల్యంగా వినియోగించేలా ప్రోత్సహించడం, ప్రత్యామ్నాయ ఎరువులను ఉపయోగించడం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, వనరుల పరిరక్షణ సాంకేతికతలను అమలు ద్వారా భూమాత ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్రాలు/యూటీలు చేపట్టిన ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇవ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ పథకం కింద, రసాయన ఎరువుల వినియోగాన్ని (యూరియా, డీఏపీ, ఎన్‌పీకే, ఎంవోపీ) గత మూడేళ్ల సగటుతో పోలిస్తే, ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో 50% ఎరువుల సబ్సిడీని ఆదా చేసిన రాష్ట్రం/యూటీ గ్రాంట్ పొందడానికి అర్హత సాధిస్తుంది.

ఈ ఏడాది జూన్ 28వ తేదీన జరిగిన సమావేశంలో, సీసీఈఏ, ఉత్పత్తి కేంద్రాల్లో పేడతో అభివృద్ధి చేసిన సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడానికి మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) రూ.1500/ఎంటీ చొప్పున ఆమోదించింది. గోబర్ధన్ కార్యక్రమం కింద వివిధ బయోగ్యాస్/సీబీజీ మద్దతున్న పథకాలు/సంబంధిత మంత్రిత్వ శాఖలు/విభాగాల కార్యక్రమలు, ఎంవోపీఎన్‌జీ తీసుకొచ్చిన 'సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్' (సతత్) పథకం, ఎంఎన్ఆర్ఈకి చెందిన 'వేస్ట్ టు ఎనర్జీ' కార్యక్రమం, డీడీడబ్ల్యూఎస్ స్వచ్ఛ్ భారత్ మిషన్ (గ్రామీణ) పథకాల ద్వారా ఈ సాయం అందుతుంది. ఇందుకోసం మొత్తం రూ.1451.84 కోట్లను (ఎఫ్‌వై 2023-24 నుంచి 2025-26 వరకు) కేటాయించింది, పరిశోధన నిధుల కోసం రూ.360 కోట్ల కార్పస్ ఇందులో కలిసి ఉంది.

కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ విషయాన్ని తెలిపారు.

# షిప్పింగ్ పరిశ్రమ కోసం కనెక్షన్ పాయింట్లు

న్యూఢిల్లీ, ఆగష్టు 5:ఓడరేవుల లో నౌకలు బెర్త్‌లో ఉన్నప్పుడు ఓడల నుండి వెలువడే ఉద్గారాలపై పెరుగుతున్న ఆందోళనతో, ఓడరేవుల లో బెర్త్‌లో ఉన్నప్పుడు వివిధ ఓడరేవుల ద్వారా నౌకలకు తీర విద్యుత్ శక్తి సులభతరం చేయబడుతుంది. అటువంటి సదుపాయానికి కనెక్షన్ పాయింట్‌ల కోసం ప్రామాణీకరణ అవసరం.

భారతీయ ఓడరేవులలో ఉన్నప్పుడు ఓడలకు తీర విద్యుత్ సరఫరాను సులభతరం చేయడానికి, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ 150 కే డబ్ల్యూ వరకు విద్యుత్ డిమాండ్ ఉన్న ఓడలకు తీర విద్యుత్ సరఫరా కోసం 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్' జారీ చేసింది. ఇది తీరం మరియు ఓడ వద్ద ఫిట్‌మెంట్‌ను ప్రామాణికం చేసింది అలాగే టగ్‌ల వంటి చిన్న ఓడలకు తీర విద్యుత్‌ను సరఫరా చేయడంలో సహాయపడుతుంది.

అంతర్జాతీయంగా వెళ్లే నౌకలకు తీర విద్యుత్‌ను సరఫరా చేయడానికి, అంతర్జాతీయ ప్రమాణీకరణ అవసరం ఎందుకంటే ఓడలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ ఓడరేవులకు ప్రయాణిస్తాయి అందువల్ల వివిధ ఓడరేవుల్లో తీర విద్యుత్‌ను తీసుకోవడానికి వేర్వేరు ఫిట్‌మెంట్‌లను కలిగి ఉండవు. దీనికి సంబంధించి, 31 మే 2023 మరియు 9 జూన్ 2023 మధ్య జరిగిన అంతర్జాతీయ సముద్రయాన సంస్థ యొక్క మారిటైమ్ సేఫ్టీ కమిటీ 107వ సెషన్‌లో అంతర్జాతీయ ప్రయాణాలలో నిమగ్నమైన నౌకల కోసం ఓడరేవులో ఆన్‌షోర్ విద్యుత్ సరఫరా (ఓ పీ ఎస్) సేవ యొక్క సురక్షిత ఆపరేషన్‌పై కొత్త మార్గదర్శకాలను ఆమోదించింది. నౌకలకు తీర విద్యుత్ సరఫరా కోసం భారత ప్రభుత్వం జారీ చేసిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు ఓడలకు తీర విద్యుత్ సరఫరా కోసం సంబంధిత అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. అనేక ప్రమాణ వర్గీకరణ సంఘాలు ఆయిల్ ట్యాంకర్లు వంటి ప్రమాదకరమైన సరుకులను రవాణా చేసే నౌకలకు తీర విద్యుత్ సరఫరా కోసం నియమాలను అభివృద్ధి చేశాయి. అటువంటి నౌకలకు తీర విద్యుత్ సరఫరా కోసం ప్రమాద అంచనాను నిర్వహించేటప్పుడు వీటిని పరిగణనలోకి తీసుకుంటారు.

కేంద్ర ఓడరేవులు, నౌకాయాన మరియు జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి.. మంత్రి పెద్దిరెడ్డి




అనంతపురం, ఆగస్టు 5 : అధికారులు అందరూ బాధ్యతగా తీసుకుని ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. అనంతపురం పర్యటనలో ఉన్న మంత్రి కళ్యాణదుర్గం, గుంతకల్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ శ్రీనివాస రావు, తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ? రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సమీక్షలు నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారన్నారు. తద్వారా నియోజకవర్గాల వారీగా జరగాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు అందించడం జరుగుతుందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు కళ్యాణదుర్గం, గుంతకల్ నియోజకవర్గం పై సమీక్ష చేస్తున్నామన్నారు. ఎన్నికలు కూడా సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే చేసిన అభివృద్ధి మరింత అభివృద్ధిని జోడించాలన్నారు. ప్రజాప్రతినిధులు కూడా ప్రాధాన్యతల వారీగా ప్రజలకు అవసరమైన పనులు చేపట్టాలన్నారు.

# జాతీయ మారిటైమ్ వారసత్వ భవనం కోసం సహకారం

న్యూఢిల్లీ, ఆగష్టు 5:భారతదేశం యొక్క ఘనమైన మరియు వైవిధ్యమైన సముద్ర వారసత్వాన్ని ప్రదర్శించడానికి, ఓడరేవులు, నౌక మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ అహ్మదాబాద్ సమీపంలోని లోథాల్ వద్ద నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ (ఎన్ హెచ్ ఎమ్ సి)ని అభివృద్ధి చేయాలని భావించింది. ఎన్ హెచ్ ఎమ్ సి పద్నాలుగు గ్యాలరీలను కలిగి ఉంటుంది, ఇందులో హరప్పా కాలం నుండి నేటి వరకు భారతదేశం యొక్క సముద్ర వారసత్వాన్ని ప్రదర్శించే నావికా గ్యాలరీ ఉంటుంది. భారతదేశంలోని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల యొక్క వైవిధ్య సముద్ర వారసత్వాన్ని ప్రదర్శించే తీర రాష్ట్రాల పెవిలియన్లు కూడా ఈ సముదాయంలో కనిపిస్తాయి. ఎన్ హెచ్ ఎమ్ సి అభివృద్ధికి సాంస్కృతిక సహకారం కోసం పోర్చుగల్ దేశంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. భారతదేశానికి సముద్ర సంబంధాల చరిత్ర ఉన్న అనేక ఇతర దేశాలతో కూడా ఇలాంటి అవగాహన ఒప్పందాలు ప్రతిపాదించబడ్డాయి. ఫేజ్ ఎ ఎ కి సంబంధించి ఇప్పటి వరకు 35% నిర్మాణం పూర్తయింది.

ఎన్ హెచ్ ఎమ్ సి వద్ద భారతదేశం యొక్క సముద్ర వారసత్వంపై అవగాహన పెంచడానికి విద్యా మరియు వినోదాత్మక రూపంలోదృశ్య ప్రదర్శన కోసం అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించడానికి ప్రాముఖ్యత ఇస్తారు. లీనమయ్యే ప్రదర్శన, రివీలింగ్ స్పేస్‌లు మరియు ఇంటరాక్టివ్ టెక్నాలజీ ద్వారా భారతదేశ భవిష్యత్ సముద్ర ప్రగతి పథం పై సందర్శకులకు స్ఫూర్తినిస్తుంది. ఈ కాంప్లెక్స్ ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుందని మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు.కేంద్ర ఓడరేవులు, నౌక మరియు జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# వర్చువల్ కోర్టుల పురోగతి

న్యూఢిల్లీ, ఆగష్టు 5: న్యాయ స్థానంలో కక్షిదారు లేదా న్యాయవాది ఉనికిని తొలగించడానికి, వర్చువల్ ప్లాట్‌ఫారమ్‌లో (దృశ్యమాధ్యమ వేదిక) కేసుల పరిష్కారం కోసం ఉద్దేశించిన భావన వర్చువల్ కోర్టులు. న్యాయస్థాన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి, చిన్నపాటి వివాదాలను పరిష్కరించడానికి న్యాయవాదులకు సమర్థవంతమైన మార్గాన్ని అందించేందుకు ఈ భావనను అభివృద్ధి చేశారు. వర్చువల్ కోర్టును న్యాయమూర్తి వర్చువల్ ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నిర్వహించవచ్చు. దీని అధికార పరిధి రాష్ట్రవ్యాప్తంగా ఉండటమే కాక 24చీ7 ఇది పని చేస్తుంది. ప్రస్తుతం వర్చువల్ కోర్టులను ట్రాఫిక్ చలాన్‌కు సంబంధించిన కేసులను మాత్రమే నిర్వహిస్తున్నాయి. ఇది లిటిగేషన్ ఖర్చులను తగ్గించడమే కాక ట్రాఫిక్ చలాన్ కేసుల పరిహార ప్రక్రియను సరళీకృతం చేసింది. దాదాపు 3.26 కోట్ల కేసులు (3,26,14,617)ను 22 వర్చువల్ కోర్టుల ద్వారా నిర్వహించగా, 39 లక్షల (39,16,405)కు పైగా కేసులలో, రూ. 419.89 కోట్లకు పైగా ఆన్‌లైన్ జరిమానాను 30.06.2023వరకు వసూలు చేశారు. జభారతదేశ వ్యాప్తంగా వర్చువల్ కోర్టుల ద్వారా పరిష్కరించిన కేసుల వివరాలను అనెక్చర్-1లో జోడించడం జరిగింది. 30.06.2023 నాటికి 18 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలలో, అంటే ఢిల్లీ (2) హర్యానా, గుజజరాత్, తమిళనాడు, కర్ణాటక, కేరళ (2), మహారాష్ట్ర (2), అస్సాం, ఛత్తీస్‌గఢ్, జమ్ము ఉ కాశ్మీర్ (2), ఉత్తర్‌ప్రదేశ్, ఒడిషా, మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, త్రిపుర, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలో 22 అటువంటి కోర్టులు ఉన్నాయి.

న్యాయ సంస్కరణలపై కార్యాచరణ పరిశోధన ఉ అధ్యయనాల పథకం కింద విభాగం కాలానుగుణంగా అర్హత కలిగిన సంస్థల నుంచి న్యాయ బట్వాడా, న్యాయ సంస్కరణల క్షేత్రంలో వివిధ అంశాలపై పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తుంది. ఇటీవల భారతీయ న్యాయ బట్వాడా వ్యవస్థ కింద వర్చువల్ కోర్టుల విస్తరణకు సంబంధించి పరిధిని అన్వేసించడంపై ప్రతిపాదనలను ఆహ్వానించారు. కార్యాచరణ పరిశోధనల కింద అన్ని ప్రతిపాదనలను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం మూల్యాంకనం చేయడమే కాక పేర్కొన్న పథకం కోసం రూపొందించిన ప్రాదజెక్టు మంజూరు కమిటీ ఆమోదానికి లోబడి ఉంటాయి.

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## -ఈ నెల 21న తుది ఓటరు జాబితా ప్రదర్శన
## -ఆదిలాబాద్ జిల్లాలో అదనంగా 9 పోలింగ్ కేంద్రాలు
## -కలెక్టర్ రాహుల్ రాజ్



ఆదిలాబాద్, ఆగష్టు 5:రాబోయే అసెంబ్లీ అన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పనపై రాజాకీయ పార్టీల ప్రతినిధులు వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. సమగ్ర ఓటరు జాబితాను ఈ నెల 21న అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. 1350 కంటే ఎక్కువ ఓటర్ల సంఖ్య ఉన్న పోలింగ్ కేంద్రం పరిధిలో అదనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు.

మొత్తం జిల్లాలో 9 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 4 పోలింగ్ కేంద్రాలను మరో చోటుకు మార్చినట్లు వెల్లడించారు. ఓటర్లు వారి పోలింగ్ కేంద్రాన్ని జాబితాలో సరిచుసుకోవాలని సూచించారు. జిల్లాలో 592 పోలింగ్ కేంద్రాలున్నాయని, అందులో ఆదిలాబాద్ నియోజకవర్గంలో 290, బోథ్‌లో 302 ఉన్నాయని తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్లకు జాబితాను సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని పార్టీల ప్రతినిధులు సహకారించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జంగిలి ప్రశాంత్, రాము, దినేశ్‌మటోలియ, భీంసేన్ రెడ్డి, చంద్రల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బంధుల పేరుతో కేసీఆర్ డ్రామాలు: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బంధుల పేరుతో కేసీఆర్ డ్రామాలు చేస్తున్నారు,బీఆర్ఎస్ ప్రభుత్వంబంద్ అయ్యే రోజులు దగ్గర పడడంతోనే డ్రామాలు ఆడుతున్నారని ఓటమి భయం ఎక్కువైందని భువనగిరిఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందిధర్నాకు ఎంపీ కోమటిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు కరోనాస మయంలో ఎంతో పోరాడారని... కార్మికులు ధర్నా చేయబట్టి నెల రోజులు దాటుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని కోర్టులు చెప్పినా కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు.గతంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో కలిపేది లేదన్న కేసీఆర్ ఇప్పుడు విలీనం చేశారన్నారు. ఇంకో మూడు నెలల్లో కాంగ్రెస్ప్రభుత్వం వస్తుందని.. పంచాయతీ కార్మికుల జీతం పెంచుతామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:డా.శంకర్




ఖమ్మం, ఆగష్టు 5: (నేటినిజం ప్రతినిధి): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ యునాని వైద్యాధికారి డా. శంకర్ అన్నారు.

స్థానిక స్తంభానినగర్ లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు జ్వరం, దగ్గు, జలుబుకు యునాని వైద్యంతో మంచి ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు. శనివారం చేపట్టిన వైద్య శిబిరంలో 230 మంది చికిత్స పొందినట్లు వైద్యాధికారి అన్నారు.

# 6న అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన

హైదరాబాద్, ఆగష్టు 5:దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో 50 అమృత్ భారత్ స్టేషన్లను అభివృద్ధి చేయడానికి పనులు ప్రారంభించనున్నారు. అందుకు సంబంధించి ఈనెల 6న ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు శుక్రవారం రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రకటించారు.

ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జోన్ ఆధ్వర్యంలో అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి, అందుకోసం కేటాయించిన నిధుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణలో 21, ఏపీలో 15, మహారాష్ట్రలో 13తో పాటు కర్ణాటకలో 1 చొప్పున అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అందుకు సంబంధించి ఏయే స్టేషన్లకు ఎంత బడ్జెట్ కేటాయించారు.. అన్న వివరాలు కూడా విడుదలజేశారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద కొనసాగుతున్న స్టేషన్ల అభివృద్ధికి మొత్తం రూ. 2,079.29 కోట్లు రైల్వే బోర్డు కేటాయించిందన్నారు.

ఆధునిక అవసరాలు, ప్రస్తుత ప్రజల అవసరాలకు అనుగుణంగా హైటెక్ హంగులతో, సకల సౌకర్యాలతో రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయబోతున్నారు. అందుకు సంబంధించిన కొన్ని స్టేషన్ల నమూనా ఫొటోలను విడుదలజేశారు. వాటి అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ విడుదల చేశారు. సిటీ సెంటర్లలో ఉన్న రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. నగరానికి రెండు వైపులా ఉండే విధంగా స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నారు. స్టేషన్ భవనాన్ని పునరాభివృద్ధి చేస్తారు. ఆధునిక ప్రయాణికులకు అనుగుణంగా అన్ని రకాల వసతులు, సదుపాయాలు కల్పిస్తారు. స్టేషన్లలో పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటుతారు. ఈ మేరకు అన్ని అమృత్ భారత్ స్టేషన్లలో ల్యాండ్‌స్కేప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వే జీఎం పేర్కొన్నారు.

# బీసీలపై అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఇక కొనాసాగనివ్వం ..

## -స్వయం పాలన దిశగా సాగుతాం..
## -పరకాల గడ్డ బీసీలకు రాజ్యాధికారపు అడ్డా ?
## -బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు - దాసు సురేశ్ ,



పరకాల ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బీసీలు అగ్రవర్ణాలకు ఓట్లేసే కాలం చెల్లిందనీ ఇకపై బీసీల ఆధిపత్య స్థానాల్లో బీసీలే అధికారాన్ని చేపట్టేలా క్షేత్ర స్థాయి ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ పరకాలలో నిర్వహించిన బీసీల రాజ్యాధికార సదస్సులో పేర్కొన్నారు.. శనివారం పరకాల పట్టణంలో బీసీ రాజ్యాధికార సమితి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పొదిల రాజు నేతృత్వంలో నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశానికి బీసీ నాయకులు, ప్రజాసంఘాల,ఉద్యమ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున విచ్చేశారు.. "పరకాల గడ్డ బీసీల రాజ్యాధికార అడ్డ" అని ముఖ్త ఖంఠంతో నినదించారు..తెలంగాణ రాష్ట్రంలో 72 అసెంబ్లీ స్థానాల్లో 60 శాతం బీసీలున్నా ఈ స్థానాల్లో సగానికి పైగా అగ్రవర్ణ పాలకులే రాజ్యమేలుతూ బీసీల అవకాశాలను హరిస్తున్నారని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు..ప్రభుత్వ , ప్రజల భూములను అమ్ముతూ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆరోపించారు.. వరదలతో నిండా మునిగిన పేద వర్గాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి పక్క రాష్ట్రాల్లో వేల కొద్ది వాహనాలతో పర్యటించడం దేనికి నిదర్శనమన్నారు.58 శాతం జనాభా ఉన్న బీసీలు పరకాలలో ఎమ్మెల్యే స్థానంలో ఉండాల్సి ఉన్నా గడిచిన 75 సంవత్సరాలు నుండి కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే బీసీ నాయకత్వం అధికారంలో కొనసాగడం అగ్రకుల పార్టీల దాష్టీకానికి దర్పణం పడుతుందని దాసు సురేష్ తెలిపారు.బీసీలను దళితులను తెలివితక్కువ వారనీ , ఏ పనికీ పనికిరారంటూ అవమానించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రానున్న ఎన్నికల్లో బీసీ ల ఓట్లెలా అడుగుతారని నిలదీశారు..పరకాల ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డంపెట్టుకొని వేల కోట్ల కాంట్రాక్టులు పొందుతూ బీసీల,పేదల సమస్యలను అటకెక్కించారంటూ ఆరోపిం చారు..పరకాల నియోజక వర్గంలో ప్రభుత్వ భూములను కాజేయడమే కాక కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ముసుగులో వందల ఎకరాల రైతుల భూములను మింగేశారని దాసు సురేశ్ ఆరోపించారు.. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి పనులను తన కుటుంభ సభ్యులకు కేటాయించుకొని రైతుల నోళ్ళలో ధర్మారెడ్డి మట్టికొట్టారన్నారు.. మా ఓట్లతో మా పైనే ఆధిపత్యం చెలాయించే అగ్రకుల ఆధిపత్యానికి చరమ గీతం పాడుతూ బీసీనే పరకాల ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మంత్రి కాశయ్య స్థానిక బీసీ నాయకులు లక్క సురేశ్ ముదిరాజ్, సర్వ రజన్న, పడిపాల వెంకన్న శాలివాహన, గడ్డం సర్వేషాం పద్మశాలి, దుంపెటి నాగరాజు పద్మశాలి, బండ సాంబయ్య , వాల్మీకి బోయ, వలిపిడి సుధీర్ మేదరి బాణాల వెంకటేష్,జూ కిషన్ రావు అరే, నేరెళ్ల రంజిత్ రజక,ఎ శ్రీధర్ మేర, తూముల రఘువీర్ నయాని బ్రమ్మ తదితరులు పాల్గొన్నారు ..

# వలంటీర్ల ద్వారా సర్పంచ్‌ల అధికారాలను లాక్కుంటున్న సీఎం జగన్

## -జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అమరావతి ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వలంటీర్ల ద్వారా సర్పంచ్‌ల అధికారాలను సీఎం జగన్ లాక్కుంటున్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం పవన్ మీడియాతో మాట్లాడుతూ.. వలంటీర్ వ్యవస్థను తెచ్చి పంచాయతీ రాజ్‌కు పోటీగా నడుపుతున్నారని వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రజలకు చేరువ అయ్యే మనుషులుగా కాకుండా వలంటీర్లు వైసీపీ కార్యకర్తలుగా ఉన్నారని మండిపడ్డారు. సర్పంచ్‌లు కష్టపడి ఎన్నికల్లో విజయం సాధిస్తే వారికి హక్కులు లేకుండా చేశారని దుయ్యబట్టారు. న్యాయం అడిగితే... పోలీసులతో అరెస్టులు చేస్తున్నారని అన్నారు. కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు.అందరూ కలిసికట్టుగా గ్రామీణాభివృద్ధి కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం చేసేలా జనసేన మ్యానిఫెస్టోలో పెడతామని చెప్పారు. గాంధీజీ వంటి వారికే విమర్శలు తప్పలేదు... తాను అన్నీ తట్టుకునేందుకు సిద్ధమై వచ్చానని అన్నారు. కేంద్రం ఎన్ని నిధులు పంపినా అవి దుర్వినియోగం అయిపోతున్నాయన్నారు. అధికారం ఉంది కదా అని... పంచాయతీల డబ్బు దొంగతనం చేస్తున్నారని.. అటువంటి వారిని దొంగలు అనకుండా ఏమంటారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.సర్పంచ్‌లకు ఎన్నికలు పెట్టకుండా ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకుంటారా అని నిలదీశారు. అధికార మదంతో అడ్డగోలుగా పని చేయకూడదన్నారు. ఏకగ్రీవాలకు జనసేన వ్యతిరేకం.. దీనిపై కేంద్రం చట్టం చేయాలని కోరారు. కొన్ని చోట్ల పోటీ చేసిన సర్పంచ్‌లను భయపెట్టి హింసించారన్నారు. ఒక చోట ఏకంగా అభ్యర్థిని చంపేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలల్లో పోటీ చెసే హక్కు అందరికీ ఉంటుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు కాలరాసే హక్కు సీఎం జగన్‌కు కూడా లేదన్నారు. సర్పంచ్‌లకు సంపూర్ణంగా చెక్ పవర్ ఉండాలన్నారు. మేధావులతో కూడా మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. సర్పంచ్‌లు వలంటీర్ వ్యవస్థపై దృష్టి పెట్టలాని సూచించారు. మీకు మూడు వేలు... వలంటీర్లకు ఐదువేలా అని ప్రశ్నించారు. సర్పంచ్‌ల హక్కులు, అధికారాలు లాక్కుంటారా అని మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థలో లోపాలపై అందరూ అధ్యయనం చేయాలన్నారు. భవిష్యత్తులో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం దిశగా అడుగు వేద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# చరిత్ర సృష్టించిన భారత టీనేజర్.. తొలి వ్యక్తిగత స్వర్ణం గెలిచిన అదితి

న్యూఢిల్లీ, ఆగష్టు 5:బెర్లిన్‌లో జరుగుతున్న వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో భారత టీనేజర్ అదితి గోపిచంద్ స్వామి సంచలనం సృష్టించింది. వ్యక్తిగత విభాగంలో పసిడి పతకంసాధించిన భారత ఆర్చర్‌గా 17 ఏళ్ల అదితి రికార్డు నెలకొల్పింది. ఈరోజు జరిగిన ఫైనల్లో ఆమె మెక్సికోకు చెందిన ఆండ్రియా బెసెర్రాపై గెలుపొందింది. ఉత్కంఠ రేపిన పోరులో 149-147తో అదితి విజయం సాధించింది.

'గత కొన్నాళ్లుగా పడిన కష్టమంతా ఈరోజు నన్ను చాంపియన్‌ను చేసింది' అని ఫైనల్ అనంతరం అదితి అంది. ఈ పోటీల్లో ఆమెకు ఇది రెండో గోల్డ్ మెడల్ కావడం విశేషం. నిన్న జరిగిన ఫైనల్లో భారత ఆర్చరీ త్రయం జ్యోతి సురేఖ వెన్నం, పర్నీత్ కౌర్, అదితీ గోపిచంద్ స్వామి మెక్సికో ఆర్చర్లను ఓడించిన విషయం తెలిసిందే.

# కంపెనీల స్థాపనలో ప్రతిపాదనలకు ప్రభుత్వ ఆమోదం

## -టీఎస్ఐపాస్, వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ నర్సింహారెడ్డి




హైదరాబాద్, ఆగష్టు 5:టీఎస్ ఐ పాస్ కింద తెలంగాణ ప్రభుత్వం గత ఎనిమిదిన్నరేండ్లలో 24 వేల కంపెనీల ప్రతిపాదనలను ఆమోదించినట్లు టీఎస్ఐపాసీ, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వెంకట్ నర్సింహారెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారతదేశంలో 3వ అతి పెద్ద ప్లాస్టిక్ ఎక్స్ పో హిప్‌లెక్స్ 2023 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ఐపాసీ వీసీ, ఎండీ ఈ. వెంకట్ నర్సింహారెడ్డి విచ్చేసి ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషన్ అండ్ ఫెసిలిటేషన్ ఆఫీస్ డి.చంద్ర శేఖర్, హెచ్ఎంఈఎల్ ఎండీ, సీఈఓ ప్రభుదాస్, గెయిల్ మార్కెటింగ్ పెట్రో కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీవాస్తవ, ఇండియన్ ప్లాస్టిక్స్ ఇనిస్టిట్యూట్ సౌత్ జాతీయ అధ్యక్షుడు అనీల్‌రెడ్డి వెన్నం, ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు మీలా జయదేవ్‌లతో కలిసి శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆహార పరిశ్రమలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వాహణ పరిశ్రమలో ఉపయోగించే ప్లాస్టిక్‌లపై జీఎస్టీని తగ్గించాలన్నారు. టీఎస్ ఐ పాస్ చట్టం రాష్ట్ర ప్రభుత్వ, పరిశ్రమల స్థాపనకు అవసరమైన వివిధ లైసెన్సుల జారీకి వేగవంతమైన ప్రాసెసింగ్‌ను అందిస్తున్నదని, గత ఎనిమిదిన్నర ఏండ్లలో 24 వేల పరిశ్రమల ప్రతిపాదనలను ఆమోదించినట్లు చెప్పారు.

లఇందులో భాగంగా మొదటి ప్లాస్టిక్ పార్క్ పూర్తిగా అమ్ముడు పోగా, రెండోది కావాలంటే టీఎస్ఐపాసీ భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు. ఎంఎస్ఎంఈలకు వసతి కల్పించేందుకు వీలుగా కేటాయింపు మొదలైన వాటికి సంబంధించిన అన్ని సమస్యలను టీఏపీఎంసీ అభివృద్ధి చేయగలదని భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషన్ అండ్ ఫెసిలిటేషన్ ఆఫీస్ డి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్లాస్టిక్ పరిశ్రమలకు హబ్‌గా ఉన్నదన్నారు. ప్రపంచంలో ప్లాస్టిక్ అనేది సమస్య కాదని, వాటిని పారవేయడమే పెద్ద సమస్యగా మారుతుందని హెచ్ఎంఈఎల్ ఎండీ, సీఈఓ ప్రభుదాస్ అన్నారు. ప్లాస్టిక్ నుంచి వాటిల్లే విపత్తును పరిష్కరించడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయడం తిరిగి ఉపయోగించడమే సరైన మార్గమన్నారు. దక్షణ భారతదేశంలో ప్లాస్టిక్ పరిశ్రమకు తాప్మా మార్గదర్శకం చూపుతుందని గెయిల్ మార్కెటింగ్ పెట్రో కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీవాస్తవ అన్నారు. యుఎస్ఏలో చైనా తరువాత భారతదేశం 3వ అతి పెద్ద ప్లాస్టిక్ వినియోగదారుగా 6 నుంచి 7 శాతం నిరంతరం వృద్ధి చెందుతున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్‌పై విధించిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఏఐపీఎంఏ, టీఏపీఎంఏఎస్ తరుపున ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు అనిల్‌రెడ్డి వెన్నం తెలిపారు. ఆహార ప్యాకేజింగ్ పరిశ్రమతో పాటు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమలో ఉపయోగించే ప్లాస్టిక్‌లపై విధించిన జీఎస్టీని తగ్గించడాన్ని జీఎస్టీ కౌన్సిల్ అభ్యర్థనను పరిగణించాలన్నారు.

# హెల్త్‌కి ఇంపార్టెన్స్.. 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు: మంత్రి హరీశ్

హైదరాబాద్, ఆగష్టు 5:తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేళ్లలో 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మంజూరు చేసినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. వీటిలో ప్రస్తుతం 21 కళాశాలలు పనిచేస్తుండగా, ఎనిమిది కళాశాలలు ఎస్టాబ్లిష్? మెంట్? అవుతున్నాయని మంత్రి అన్నారు. ఇవ్వాల (శనివారం) అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై వివరణ ఇచ్చారు. జులైలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 100 మందితో 8 కొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసిందన్నారు.

తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రభుత్వం సంవత్సరానికి రూ. 10,000 రుసుము వసూలు చేస్తుందని, ఒక్కొక్క వైద్య విద్యార్థి ఖర్చుకు దాదాపు రూ. 30 లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి ఈ వివరణ ఇచ్చారు. పీజీ డాక్టర్‌కు దాదాపు రూ. 45 లక్షలు, సూపర్ స్పెషాలిటీ డాక్టర్‌కు రూ. 75 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. 100 సీట్లు, 430 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు దాదాపు రూ. 300 కోట్లు, 150 సీట్లు, 600 పడకల ఆస్పత్రికి రూ. 500 కోట్లు ఖర్చు అవుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# భారత్‌తో వన్డే సిరీస్ ముందు కంగారు జట్టుకు షాక్.. విశ్రాంతి తీసుకోనున్న కెప్టెన్ కమిన్స్



న్యూఢిల్లీ, ఆగష్టు 5: ఇంగ్లండ్ గడ్డపై వారం క్రితమే యాషెస్ సిరీస్ డ్రా చేసుకున్న ఆస్ట్రేలియా కు షాక్. ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ టీమిండియా పర్యటనకు దూరం కానున్నాడు. యాషెస్ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన కమిన్స్ ఈ సిరీస్‌కు అందుబాటులో లేకపోవడానికి కారణం ఏంటో తెలుసా..? ఎడమ చేతి మణికట్టు గాయం. అవును.. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో కమిన్స్ ఎడమ చేతి మణికట్టు విరిగింది. ఆ గాయం నుంచి కోలుకునేందుకు సమయం పట్టనున్నందున కమిన్స్ విశ్రాంతి తీసుకుంటాడని ఆస్ట్రేలియా మీడియా తెలిపింది.

అయితే.. క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం కమిన్స్ గాయంపై ఇప్పటివంకూ అధికారికి ప్రకటన చేయలేదు. వచ్చే నెలలో దక్షిణాఫ్రికా, ఇండియా టూర్ కోసం ఆసీస్ సెలెక్టర్లు జట్టును ఎంపిక చేయాల్సి ఉంది. ఆలోపు కమిన్స్ గాయంపై స్పష్టత రావొచ్చు.

ఎడమ చేతి మణికట్టుకు పట్టీ వేసుకున్న కమిన్స్

కంగారు జట్టు సెప్టెంబర్‌లో మూడు వన్డేల సిరీస్ కోసం భారత్‌కు రానుంది. సెప్టెంబర్ 22న మొహాలీ వేదికగా తొలి వన్డేలో ఇరుజట్లు తలపడనున్నాయి. ఒకవేళ కమిన్స్ ఆడకుంటే మిచెల్ మార్ష్(ఓతిబిఇష్ట్రవశ్రీశ్రీ ఓజీతీబష్ట్ర)కు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఈ విధ్వంసక ప్లేయర్ ఆసీస్ టీ20 కెప్టెన్ రేసులో అందరి కంటే ముందున్న విషయం తెలిసిందే.

ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్ కెప్టెన్‌గా గొప్పగా రాణిస్తున్నాడు. అతడి నేతృత్వంలోని ఆసీస్ ఓవల్ స్టేడియంలో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియాను ఓడించింది. దాంతో, అన్ని ఫార్మాట్లలో ఐసీసీ ట్రోఫీలు గెలిచిన మొదటి జట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. అంతేకాదు.. మూడు ఫార్మాటల్లో చాంపియన్‌గా నిలిచిన కంగారు జట్టులో సభ్యుడిగా కమిన్స్ రికార్డు నెలకొల్పాడు. యాషెస్ సిరీస్‌లోనూ కమిన్స్ ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నాడు. రెండో టెస్టులో నాథన్ లియాన్‌తో కలిసి జట్టును గెలిపించాడు. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత పుంజుకున్న ఇంగ్లండ్ రెండు విజయాలతో సిరీస్ డ్రా చేసుకుంది.

# వసంత్ కుమార్‌కు సత్కరించిన సుడా చైర్మన్



కరీంనగర్, ఆగష్టు 5: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ గానూతనంగా నియామకం చేపట్టిన కె. వసంత్ కుమార్ నుశనివారం సుడాచైర్మన్, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జె. వి. రామకృష్ణారావు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ గా నియామకమవడం సంతోషంగా ఉందన్నారు. తదనంతరం తనపై అభిమానంతో సత్కరించిన సుడా చైర్మన్ జెవి రామకృష్ణారావు కి కరాటే చైర్మన్ వసంత్ కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎదుట కలకలం.. రైతు ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ అసెంబ్లీ ఎదుట ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ఓ వ్యక్తి హఠాత్తుగా అసెంబ్లీ ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు నీళ్లు చల్లి అడ్డుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామ రైతుగా పోలీసులు గుర్తించారు. గన్‌పార్కు దగ్గర పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకునేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుని సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఎన్జీవో ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్-సేవింగ్ లైవ్స్ కార్యక్రమం

## -రోడ్డు భద్రత నియమాలు పాటించాలి
## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శనివారం ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో 'రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్-సేవింగ్ లైవ్స్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగాజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై, పోలీస్, ఎన్జీవోస్ అధికారులతో కలిసి

ఆర్ఎస్ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూదేశానికి భవిష్యత్తు యువత అని, దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది యువత అన్నారు. కానీ దురదృష్టవశాత్తు దేశంలో ఎక్కువ మంది యువత రోడ్ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని తెలిపారు. జిల్లాలో ఆర్ ఎస్ ఈ కార్యక్రమం ద్వారా రెండు నెలల పాటు పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల మీద ఒక గంట పాటు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ నియమాల పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అందులో మొదటి స్థానంలో వచ్చిన వారికి పాఠశాలల్లో, కళాశాలలో ట్రాఫిక్ నియమాలు పాటించిన విద్యార్థిని విద్యార్థులకు సూపర్ హీరో అవార్డ్ ఇవ్వడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న ట్రాఫిక్ నియమ నిబంధనలు స్నేహితులకు, బంధువులకు,కుటుంబ సభ్యులకు చెప్పాలన్నారు. ఆర్ఎస్ఈ కార్యక్రమంలో భాగంగా ఆసక్తి గలా విద్యార్థిని, విద్యార్థులకు లైసెన్స్ కోసం ఉచితంగా శిక్షణ ఇచ్చి లైసెన్స్ ఇప్పివ్వడంజరుగుతుందన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలావరకునివారించగలుగుతామని,



వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం కాబట్టి ఎంత ఎక్కువ వేగంగా వెళ్ళినా ఒక రెండు మూడు నిమిషాల్లో ముందు మాత్రమే చేరుకోగలమని అన్నారు. కానీ అది ఏదైనా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమాలు పాటించి ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ, కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి వాహన దారుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్స్ కలిగి ఉండాలని కోరారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజాని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించే ట్రాఫిక్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, ట్రాఫిక్ నియమాలు పాటించి హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడంతో పాటుగా హెల్మెట్ ధరించని వాహన దారులకు హెల్మెట్ లేకపోతే కలిగిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఎన్జీవో ఓజా, టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఆర్ఎస్ఐ రాజు, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేషనల్ లెవెల్ నాసా కాంపిటీషన్లో శ్రీ చైతన్య విద్యార్థుల హవా



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): నేషనల్ లెవెల్ నాసా వారి నిర్వహించిన కాంపిటేషన్ పోటీల్లో సిరిసిల్ల శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అంతర్జాతీయ వివిధ రకాల ప్రాజెక్టుల సేకరణలో భాగంగా సిరిసిల్ల శ్రీ చైతన్య విద్యార్థులు వికాస్ స్పేస్ కాలనీ ప్రాజెక్ట్ ను తయారు చేసి విద్యార్థులు ఆన్లైన్లో నాసా వారికి కి పంపించడం జరిగింది. ఈ నాసావారు ప్రాజెక్టును స్వీకరించి జాతీయ స్థాయిలో సెకండ్ ప్రైజ్ ను సెలెక్ట్ చేసి మెరిట్ ప్రశంస పత్రాలు ప్రధానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకునూరు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండే సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, అందులో నైపుణ్యం పొందేటట్టుగా ప్రోత్సాహం అందించాలని, వారు వాటిలో నైపుణ్యంలో అవుతారని అన్నారు. సైన్స్ శాస్త్రం పట్టా అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశిష్టాత్మకంగా తెలపాలని తద్వారా వివిధ అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని మరి పోటీ పరీక్షలో పాల్గొనడానికి విశ్వాసం కలుగుతుందని చెప్పారు. ఇలాంటి కంపిటేషన్ ల వాళ్ళ పిల్లలో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీయడానికి చాలా దోహదపడతాయి. అన్నారు. జాతీయ స్థాయిలో మా విద్యార్థులకు సెకండ్ ప్రైజ్ వచ్చినందుకు విద్యార్థులను శ్రీ చైతన్య విద్య సంస్థల చైర్మన్ మల్లపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య డీజీఎం లక్ష్మణ్ రావు, రీజినల్ ఇన్చార్జ్ ముద్ర కోలా రాజు, కోఆర్డినేటర్ లక్ష్మి నాయుడు, ప్రిన్సిపాల్ వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ గాజుల గణేష్, సి. ఇన్చార్జ్ సిహెచ్ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ పాఠశాలలో పల్లె సృజన కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లోశనివారం పల్లె సృజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రియేటివ్ మైండ్స్ ఏజీఎంనూతనంగా ఆవిష్కరించిన వివిధ వ్యవసాయ పనిముట్లను, సైన్స్ అగ్రికల్చర్ ఎక్స్ హిబిట్స్ ను ప్రదర్శించి, వ్యవసాయంలోని ఇన్నోవేషన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయంలో సైన్స్ యొక్క పాత్ర, వాటి యొక్క ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమములో కిడ్స్ కాన్వెంట్ విద్యార్తి జి మోక్షిత్ పండ్ల ప్లక్కింగ్ ను రూపొందించి, ఫ్రూట్స్ ను సులభంగా తీసే విధానాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యాక్రమములో క్రియేటివ్ మైండ్ ఏజీఎం, కరస్పాండెంట్ నరాల దేవేందర్, డైరెక్టర్ ఫసిసర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ, టీచర్స్ పాల్గొన్నారు.

## ఉజ్వల పాఠశాల విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యతపై గ్రీన్ డే కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ఉజ్వల పాఠశాల విద్యార్థులకు శనివారం చెట్ల ప్రాముఖ్యతపై గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్ల యొక్క అవశ్యకతపై ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఇందులో భాగంగా సేవ్ ట్రీస్, సేవ్ ఎర్త్ పిల్లలు చెట్లు, పండ్లతో గీసిన ప్రకృతి యొక్క చార్ట్స్ ను ప్రదర్శించి, కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలనువివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ వి.అరుణాద్రి, పాఠశాల డైరెక్టర్ పంజాల వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన దళితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -బీఆరెస్ నేత డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోఇటీవల కురిసిన భారీ వర్షాల వల్లపంట నష్టపోయిన దళితులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆరెస్ నేత డాక్టర్ గోలి మోహన్ కోరారు. ఈ సందర్భంగా నష్టపోయిన పంట పొలాలను డాక్టర్ గోలి మోహన్ శనివారం పరిశీలించారు. అనంతరం గోలి మోహన్ మాట్లాడుతూ అకాల వర్షం దళితుల భూములను బీడు భూములుగా మార్చి దళితులకు కన్నీళ్లే మిగిల్చాయన్నారు.

కష్టపడి సంపాదించుకున్న భూముల్లో ఇసుక చేరి పంట పొలాలు మొత్తం నాశనమై వారి స్థితి అధోగతై అనాథలుగా రోడ్డుపై పడ్డారన్నారు. పొలాలలో ఇసుక చేరి వారు కష్టపడి సంపాదించుకున్న భూమిలో ఇసుక మాత్రమే మిగిలిన పరిస్థితి కనబడుతున్నారు. అధికారులు మూలవాగు భాగాన సరైన సమయంలో పరిశీలించకపోవడం, చుట్టుపక్కల ఇసుక తీయడం శాపంగా మారి దళితుల పంట భూములు బీడు భూములుగా మారాయన్నారు. ఒక రైతు బిడ్డగా



దెబ్బతిన్న పంటను చూసి దుఃఖం వచ్చిందన్నారు. ఇప్పటికైనా కూడా అధికారులు తక్షణమే స్పందించి, పంట నష్టంను అంచనా వేయాలని, తక్షణ సహాయం అందించాలని కోరారు. ఇట్టి విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి, వ్యవసాయ శాఖ మంత్రిగా దృష్టికి తీసుకెళ్తానని మాట ఇచ్చారు. ప్రజలందరూ ఏదైనా విపత్తు జరిగినప్పుడు ఐకమత్యంగా ఉండి ఒకరికొకరు చేదోడుగా ఉండాలని సూచించారు. రాజకీయాలు కాకుండా ఏదైనా ఉపయోగపడేటువంటి సమస్యను గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. లేకుంటే దీనివల్ల నష్టము పేద ప్రజలకు మాత్రమే జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మామిడిపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి జరగడానికి సహకరిస్తానని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన దళిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## నూనె ట్యాంకర్ బోల్తా.. ఆయిల్ కోసం ఎగబడిన స్థానికులు



జైపూర్, ఆగష్టు 5: ఒక నూనె ట్యాంకర్ బోల్తాపడింది. దీంతో ఆయిల్ కోసం స్థానికులు ఎగబడ్డారు. రాజస్థాన్‌లోని సిరోహి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వందలాది లీటర్ల ఆవ నూనె కలిగిన ట్యాంకర్ గుజరాత్‌లోని గాంధీధామ్ నుంచి మధ్యప్రదేశ్ వెళ్తున్నది. అయితే మార్గమధ్యంలో రాజస్థాన్‌లోని పిండ్వార ప్రాంతంలోని నాలుగు లైన్ల రహదారిలో ఆ ట్యాంకర్ బోల్తాపడింది. ఈ నేపథ్యంలో ఆ ట్యాంకర్‌లోని ఆవ నూనె రోడ్డుపై పారింది. ఈ విషయం తెలియడంతో స్థానికులు బాటిల్స్, పాత్రలు, బకెట్లతో అక్కడకు చేరుకున్నారు. ట్యాంకర్ నుంచి కారుతున్న నూనెను వాటిల్లో పట్టుకునేందుకు పోటీపడ్డారు.

కాగా, ఈ విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయిల్ కోసం ఎగబడిన స్థానికులను అక్కడి నుంచి తరిమారు. ఈ ప్రమాదంలో ట్యాంకర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అతడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ప్రమాదం నుంచి కాపాడే ప్రయత్నంలో ఆ ట్యాంకర్ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడిందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు నూనె కోసం స్థానికులు ఎగబడిన వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో రెడ్ కలర్స్ డే



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోనికిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో శనివారం రెడ్ కలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలర్స్ యొక్క ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో రెడ్ కలర్ విశిష్టతపై విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో బాగంగా చిన్నారి విద్యార్థులు రెడ్ కలర్స్ డ్రెస్సులు ధరించి, ఉత్సహముగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధరక్షన్ వసు పియ, టీచర్స్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి బైక్ బోల్తా- ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

మెదక్, ఆగష్టు 5:(నేటినిజం ప్రతినిధి): ద్విచక్ర వాహనం అదుపుతప్పడం వలన ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని బట్టమ్మ గుడి ఎదురుగా ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే ఎస్ఐ శివప్రసాద్ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం? కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం అరగొండ గ్రామానికి చెందిన వడ్ల రాజు (35) హైదరాబాద్ లోని ఐక్య కంపెనీలో పనిచేస్తుంటాడు. ఈరోజు వరుసకు బావమరిదైన శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన సతీష్ ను వెంటబెట్టుకొని ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి బయలుదేరి బొంతపల్లి ఆలయంలో పూజలు నిర్వహించుకొని, మెదక్ వైపు వెళ్తుండగా.. మండల కేంద్రానికి సమీపాన బట్టమగుడి ఎదురుగా వాహనం అదుపుతప్పడంతో సతీష్ వడ్ల రాజు రోడ్డుపై పడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా వడ్ల రాజు మృతిచందగా, సతీష్ ను మెరుగైన వైద్యం కోసం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించారు. వడ్ల రాజుకు భార్య సంజన తల్లిదండ్రి ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ శివప్రసాద్ రెడ్డి తెలిపారు.

## బిఎంసి కమిషనర్‌ను కలిసిన బిడిఎఫ్ కన్వీనర్ భారత సుదర్శన్



హైదరాబాద్ ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శ్రీ కరుణాకర్ రెడ్డి ని శనివారం నాడు "ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ కన్వీనర్," బోడుప్పల్ డెవలప్మెంట్ ఫోరం (బిడిఎఫ్) స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ భారత సుదర్శన్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కమిషనర్ గారితో మన కాలనీలోని పలు సమస్యలు, వాటి పరిష్కారాల గురించి చర్చించారు. అనంతరం భారత సుదర్శన్ మాట్లాడుతూ.. కాలనీలను ఎప్పటికప్పుడూ మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తమ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని కమిషనర్ తెలిపారన్నారు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాల ప్రతినిధుల సమన్వయంతో, సహాయ సహకారాలతో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పనిచేస్తుండటం మంచి పరిణామమని సుదర్శన్ అన్నారు. కమిషనర్ ను కలిసినవారిలో సోనాలిక, బింగి శివ కుమార్ తదితరులు ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.